RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ శనివారం 21.03.2026 సంపుటి : 03 సంచిక : 105 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Sturday 21.03.2026 Volume: 03 Issue 105 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## బడ్జెట్‌లో ఆరు గ్యారంటీలకు ప్రాధాన్యం



**●6 గ్యారంటీలకు రూ.50,713 కోట్లు**

**హైదరాబాద్, మార్చి 20:** తెలంగాణ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల అమలుకు ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం భారీ కేటాయింపులు చేసింది. ఆరు గ్యారంటీల అమలుకు మొత్తం రూ.50,713 కోట్లు కేటా యిస్తున్నట్లు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇందులో రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహ జ్యోతి, సన్న వడ్లకు కేటాయింపులు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

# ప్రజా క్షేమం.. సామాజిక న్యాయం

లోపలి పేజీల్లో..

## బడ్జెట్ 3.24 లక్షల కోట్లు

### రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే లక్ష్యం



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ముఖ చిత్రాన్ని ఆవిష్కరిస్తూ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2026-27 ఆర్థిక సంవత్స రానికి గాను రూ. 3,24, 234 కోట్ల భారీ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వాల ఆర్థిక విధ్వంసాన్ని సరిదిద్దుతూ, ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిం చడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తాము గత పాలకుల వలె కాకుండా, ప్రజల సేవకుల లాగా పని చేస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ పాలన సాగిస్తున్నట్లు తెలి పారు.

## జర్నలిస్టులకు మొండిచేయి

●బడ్జెట్‌లో ప్రస్తావన ఏది?

●ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల మాట ఉత్తదేనా?

●జర్నలిస్టుల సంక్షేమ సంఘం

జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజంలో కీలకమైన జర్నలిస్టులకు ప్రభుత్వం బడ్జెట్‌లో మొండిచేయి చూపింది. ఇండ్ల స్థలాల విషయంలో త్వరలోనే తీపి కబురు చెబుతామని, ఉద్యోగులతో సమానంగా హెల్త్‌కార్డులు ఇస్తామని పదేపదే చెప్పిన సర్కారు బడ్జెట్‌లో మాత్రం వాటి ఊసే ఎత్తలేదు.

7లో..



## పది పరీక్షలు లేనట్లే?

❍ప్రస్తుతం దేశమంతా +2 విధానం అమల్లో ఉంది

❍పది పరీక్షలపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

పదో తరగతి పరీక్షలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ఇకపై పదో తరగతి పరీక్షలు లేనట్లే'నని చెప్పారు. ప్రస్తుతం.. దేశమంతా ం2 విధానం అమల్లో ఉందని ప్రస్తావించారు.

- ఈ-కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో చట్టప్రకారమే ముందుకెళ్తాం
- తొందరపడితే టెక్నికల్ రీజన్స్‌తో కోర్టు తిరస్కరించే ప్రమాదం
- కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారు
- తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలి
- కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన
- తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.3.47లక్షల కోట్ల అప్పులు చేశాం
- కేసీఆర్ చేసిన అప్పులను తీర్చేందుకే అప్పులు చేయాల్సి వచ్చింది
- మంత్రి అజారుద్దీన్, కోదండరాం ఎమ్మెల్సీ కోసం సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ గవర్నర్‌ను సంప్రదిస్తాం
- ఎంపీటీసీ, జడ్పీటీసీలను తొలగించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలి
- ఇప్పుడున్న జిల్లాలు మండలాల్లో ప్రస్తుతం ఎలాంటి మార్పులూ ఉండవు
- విద్యాశాఖ కమిషన్ రిపోర్టును కేకే కమిటీకి రిఫర్ చేశాం
- జీవన్ రెడ్డి అంశాన్ని టీపీసీసీ చీఫ్ చూసుకుంటారు

6లో..

కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారని ఆరోపించారు. తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలన్నారు .కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన చేశారని ఎద్దేవా చేశారు. ఆ తప్పులు తాము చేయలేమన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.3.47లక్షల కోట్ల అప్పులు చేశామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పుల ను తీర్చేందుకే తామీ అప్పులు చేయాల్సి వచ్చిందని ప్రస్తావించారు.



## భార్య పని మనిషి కాదు

●భార్యాభర్తల సంబంధాల్లో సమానత్వం అత్యంత ముఖ్యం

●వంట, క్లీనింగ్ పనుల్లో భర్తలు కూడా పాలుపంచుకోవాల్సిందే

● పెళ్లి చేసుకున్నది జీవిత భాగస్వామి కోసం కానీ సేవలు చేయించుకోవడానికి కాదు

●ఇంటి పనులు కేవలం మహిళల బాధ్యత అనే పాత భావజాలాన్ని భర్తలు మార్చుకోవాలి

●సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**ఢిల్లీ:** భార్యాభర్తల సంబంధాల్లో సమానత్వం అత్యంత ముఖ్యమని సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భార్యను పనిమనిషిలా చూడకూడదని, ఇంటి పనుల్లో భర్తలు కూడా బాధ్యత పంచు కోవాలని స్పష్టం చేసింది. వైవాహిక వివాదానికి సంబంధించిన ఒక కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. పెళ్లి చేసుకున్నది జీవిత భాగస్వామి కోసం కానీ సేవలు చేయించు కోవడానికి కాదని కోర్టు గట్టిగా చెప్పింది. ఇంటి పనులు కేవలం మహిళల బాధ్యత అనే పాత భావజాలాన్ని భర్తలు మార్చుకో వాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా పురుషులు తమ ఆలోచనలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని ధర్మాసనం సూచించింది. వంట, శుభ్రపరిచే పనులు వంటి గృహ కార్యకలాపాల్లో భర్తలు కూడా సమానంగా చేయాల్సిం దేనని పేర్కొంది. ఇంటి పనుల్లో సమాన భాగస్వామ్యం ఉన్నప్పుడే భార్యాభర్తల మధ్య బంధం బలపడుతుందని కోర్టు అభిప్రాయపడింది.



## పాత పింఛను ప్రస్తావన లేకపోవడం విచారకరం

### సీపీఎస్ ఉద్యోగుల సంఘం



**హైదరాబాద్, మార్చి 19 :** బడ్జెట్‌లో పాత పెన్షన్ విధానం అమలు ప్రస్తావన లేకపో వడంపై సీపీఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు స్థితప్రజ్ఞ విచారం వ్యక్తం చేశారు. వృద్ధాప్యంలో ఉద్యోగులకు భరోసా కల్పించే పెన్షన్ అనేది ఎవరో పెట్టే బిక్ష కాదని, అది తమ హక్కని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల జరుగుతున్న ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వంటి అంతర్జాతీయ పరిణామాల వల్ల మార్కెట్లు కుదేలై, సీపీఎస్ ఉద్యోగుల ప్రాన్ ఖాతాల్లోని నిధులు ఆవిరవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఎస్ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలని, పెండింగ్ సమస్యలన్ని పరిష్కరించాలని శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. తక్షణమే పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో సీపీఎస్ ఉద్యోగులంతా ఏకమై ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్థితప్రజ్ఞ హెచ్చరించారు.

## ప్రమాదపుటంచున
# ప్రాంతీయ పశువైద్యశాల భవనం

**శిథిలావస్థకు చేరినా**

**పట్టించుకోని పాలకుల వైనం**

**జనోదయ : మంథని**




మంథని మండల కేంద్రంలోని ప్రాంతీయ పశు వైద్యశాల శిథిలావస్థకు చేరింది. ఇందులో పనిచేస్తున్న సిబ్బంది ప్రాణాల చేతిలో పెట్టుకొని భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారు. 10 సంవత్సరాలుగా దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు అన్న చందంగా పశువుల దవాఖాన పరిస్థితి ఉంది. మాకు నూతన భవనం నిర్మించి ఇవ్వండి మహాప్రభో అని సర్కారుకు ఎన్నిసార్లు విన్నపాల ద్వారా మొరపెట్టుకున్న పట్టించుకునే వారే కరు వయ్యారని సిబ్బంది వాపోతున్నారు. వ్యా ధుల బారిన పడిన పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలను, కుక్కలను స్థానిక రైతులు, ప్రజలు తీసుకు వచ్చి వైద్యం చేయించుకుంటారు. మంథని మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరి అద్దె భవ నాల్లో ఉంటున్న కార్యాలయాలలో పశువుల దవాఖాన కూడా చేరిపోయింది. ఇప్పటికైనా ఇక్కడి పాలకులు పట్టించు కుని నూతన భవనం మంజూరు చేయి చాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## తాగునీటి
# వృథాను అరికట్టాలి

**మున్సిపల్ కమిషనర్ మనోహర్**



**జనోదయ, మంథని:**
మంథని మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డులలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న నీటిని వృథా చేయవద్దని కమిషనర్ మనోహర్ పట్టణ ప్రజలకు సూచించారు. అలాగే ఇంటి పన్నులు, నల్లా పన్నులు సకాలంలో చెల్లించాలని, పశువులను వీధుల్లో వదిలిపెట్టవద్దని ఆటోకు మైకులు పెట్టి ప్రచారం చేస్తున్నారు. పై అంశాలను ఉల్లంఘించిన వారిపై మున్సిపాలిటీ చట్టం ప్రకారం చర్యలు తీసుకొనబడతాయని పేర్కొన్నారు.

# ముగిసిన బడ్జెట్ ప్రసంగం..

**అసెంబ్లీ సోమవారానికి వాయిదా**

**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ సోమవారానికి వాయిదాపడింది. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, ప్రసంగాన్ని ముగించిన అనంతరం స్పీకర్ సభను వాయిదా వేశారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. అయితే బడ్జెట్‌ను ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా విమర్శించింది. బడ్జెట్ పూర్తిగా మోసమంటూ ప్రభుత్వంపై మండి పడింది. భట్టి బడ్జెట్ ప్రసంగం చేస్తుండగా బీఆర్ఎస్ స భ్యులు బడ్జెట్‌ను నిరసిస్తూ నినాదాలు మొదలుపెట్టారు. ఈ బడ్జెట్‌తో బడుగుబలహీన వర్గాలకు ఎలాంటి లాభం లేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. చివరికి బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అంతకు ముందు బీఆర్ఎస్ సభ్యుల నినాదాలతో సభలో గందరగోళం నెలకొన్నది. కాగా ఉప



ముఖ్యమంత్రి భట్టి శుక్రవారం రూ.3,24,234 కోట్ల విలువైన బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లుగా, మూలధన వ్యయం రూ.47,267 కోట్లుగా, తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లుగా పేర్కొన్నారు. రాష్ట్ర వృద్ధి రేటు 10.2 శాతంగా ప్రకటించారు. అనంతరం వివిధ శాఖలకు కేటాయింపుల వివరాలను వెల్లడించారు.

## అసెంబ్లీ నుంచి
# బీఆర్ఎస్ వాకౌట్..

**బడ్జెట్ ప్రతులను చింపిపారేసిన ప్రతిపక్ష సభ్యులు**



**హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీలో ఇవాళ ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా మోసమని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మండిపడింది. బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు బడ్జెట్ ప్రతులను చింపిపారేశారు. అనంతరం సభ నుంచి వాకౌట్ చేశారు. దాంతో అసెంబ్లీలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026–27 వార్షిక బడ్జెట్‌కు నిరసనగా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ప్రారంభించగానే.. బీఆర్ఎస్ సభ్యులు వినూత్న రీతిలో తమ నిరసన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ప్రజలను 'చెవిలో పూలు' పెట్టి మోసం చేస్తోందంటూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ చెవుల్లో పూలు పెట్టుకుని సభ నుంచి బయటికి వచ్చారు. ముందుగా బడ్జెట్ ప్రసంగం మొదలవగానే.. ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. ముఖ్యంగా 'ఆరు గ్యారంటీల' అమలు తీరుపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం సభ నుంచి బయటికి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ ఎంట్రీ వద్దకు చేరుకుని ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 'తులం బంగారం మోసం మోసం' అని నినాదాలు చేస్తూ ప్రభుత్వం పేద మహిళలను వంచించిందని విమర్శించారు. 'రెండు లక్షల ఉద్యోగాలు మోసం మోసం' అని నినదిస్తూ యువతకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవడంలో విఫలమైందని మండిపడ్డారు. ఇక 'బడ్జెట్ మోసం మోసం' అని నినాదాలు చేస్తూ ఈ బడ్జెట్‌లో పేదలకు, రైతులకు, మహిళలకు ఎలాంటి న్యాయం జరగలేదని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు.

## రాష్ట్ర మొత్తం బడ్జెట్
# 3,24,234 కోట్లు..

**ఏ శాఖకు ఎన్ని కోట్లు అంటే ..**

తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తం విలువ రూ.3,24,234 కోట్లుగా ఆయన వెల్లడించారు. రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లుగా, మూలధన వ్యయం రూ.47,267 కోట్లు, తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లుగా పేర్కొన్నారు. రాష్ట్ర వృద్ధి రేటు 10.2 శాతమని ప్రకటించారు. ఈ బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు 26,674 కోట్లు, వ్యవసాయ శాఖకు 23,179 కోట్లు, విద్యుత్ శాఖకు 21,285 కోట్లు, పౌరసరఫరాల శాఖకు 7,366 కోట్లు, పశు సంవర్ధక శాఖకు 1,529 కోట్లు, వైద్య శాఖకు 13,679 కోట్లు, కార్మిక శాఖకు 998 కోట్లు, పర్యాటక రంగానికి 1,224 కోట్లు, మహిళా శిశు సంక్షేమ శాఖకు 3,143 కోట్లు, ఎస్సీ సంక్షేమానికి రూ.11,784 కోట్లు, ఎస్టీ సంక్షేమానికి రూ.7,937 కోట్లు, బీసీ సంక్షేమానికి 12,511 కోట్లు, మైనారిటీ సంక్షేమానికి రూ.3,769 కోట్ల చొప్పున కేటాయించారు. అదేవిధంగా పట్టణాభివృద్ధి, పురపాలక శాఖకు రూ.17,907 కోట్లు, న్యాయ శాఖకు రూ.2,367 కోట్లు, రవాణా శాఖకు రూ.12,759 కోట్లు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు రూ.33,688 కోట్లు, ఐటీ శాఖకు రూ.875 కోట్లు, పరిశ్రమల శాఖకు రూ.3,490 కోట్లు, చేనేతకు రూ.258 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.7,430 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులకు రూ.22,615



కోట్లు, రాజీవ్ యువ వికాసానికి రూ.6 వేల కోట్లు, శాంతిభద్రతలకు రూ.11,907 కోట్లు, గోదావరి పుష్కరాలకు రూ.500 కోట్ల చొప్పున కేటాయించినట్లు భట్టి తెలిపారు.

# రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించడమే లక్ష్యం

- రూ. 3.24 లక్షల కోట్లతో సంక్షేమం, అభివృద్ధి
- ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మార్చి 20:** తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ముఖ చిత్రాన్ని ఆవిష్కరిస్తూ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 2026-27 ఆర్థిక సంవత్స రానికి గాను రూ. 3,24, 234 కోట్ల భారీ బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వాల ఆర్థిక విధ్వంసాన్ని సరిదిద్దుతూ, ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిం చడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తాము గత పాలకుల వలె కాకుండా, ప్రజల సేవకుల లాగా పని చేస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ పాలన సాగిస్తున్నట్లు తెలి పారు. బాబాసాహెబ్ అం బేద్కర్ ఆశయాలకు అను గుణంగా, సమాజంలోని అట్టడుగు వర్గాల సంక్షే మానికి ఈ బడ్జెట్‌లో పెద్దపీట వేశామన్నారు. గతంలో జరిగిన ఆర్థిక తప్పిదాలను సరిదిద్దుతూ, రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి బయటపడేసేందుకు కఠినమైన ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నామని సభకు వివరించారు. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ 1 స్థానంలో నిలబె ట్టడమే తమ ప్రభుత్వ ప్రధా న లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బం దులు, రాజకీయ అడ్డంకులు ఎదురైనా వెనకడుగు వేయ కుండా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని



హామీ ఇచ్చారు. ఈ బడ్జెట్ అటు సంక్షేమానికి, ఇటు అభివృద్ధికి సమ ప్రాధాన్య తనిస్తూ రూపొందించామని అన్నారు. ముఖ్యంగా వ్యవ సాయం, విద్య, వైద్య రంగా లకు గతంలో కంటే మె రుగైన కేటాయింపులు చేసి నట్లు ప్రభుత్వం వెల్ల డించింది.

## 2026-27 బడ్జెట్ స్వరూపం ...

- తెలంగాణ బడ్జెట్ రూ.3,24,234 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,34,406 కోట్లు
- మూలధన వ్యయం రూ.47,267 కోట్లు
- తలసరి ఆదాయం రూ.4,18,931 కోట్లు
- వృద్ధి రేటు 10.2శాతం
- బడ్జెట్ గణాంకాలు, కేటాయింపులు:
- రైతు సంక్షేమం- రూ.23,179కోట్లు
- సివిల్ సప్లయ్-రూ.7,366 కోట్లు
- పశుసంవర్ధక శాఖ - రూ.1,529 కోట్లు
- విద్యుత్ - రూ.21,285 కోట్లు
- విద్యా శాఖ - రూ.26,674 కోట్లు
- వైద్యం - రూ.13,679కోట్లు
- కార్మికుల సంక్షేమం - రూ.999 కోట్లు
- మహిళా శిశు సంక్షేమం - రూ.3,143 కోట్లు
- ఎస్సీ సంక్షేమం - రూ.11,784 కోట్లు
- ఎస్టీ సంక్షేమం - రూ.7,937కోట్లు
- బీసీ సంక్షేమం - రూ.12,511 కోట్లు
- మైనారిటీ సంక్షేమం - రూ.3,769 కోట్లు
- రాజీవ్ యువ వికాసం - రూ.6వేల కోట్లు
- గృహ నిర్మాణం - రూ.7,430 కోట్లు
- ఐటీ రంగం - రూ.875 కోట్లు
- పరిశ్రమలు - రూ.3,490 కోట్లు
- చేనేత - రూ.258 కోట్లు
- పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి - రూ.33,688 కోట్లు
- సాగునీటి ప్రాజెక్టులు - రూ.22,615 కోట్లు
- రవాణా శాఖ - రూ.12,759 కోట్లు
- న్యాయ శాఖ - రూ.2,367 కోట్లు
- పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ - రూ.17,907కోట్లు
- శాంతి భద్రతలు - రూ.11,907 కోట్లు
- గోదావరి పుష్కరాలు - రూ.500 కోట్లు
- పర్యాటక శాఖ - రూ.1,224 కోట్లు
- పంచాయతీరాజ్ రోడ్లకు 2, 062 కోట్లు
- రోడ్లు భవనాల శాఖకు 6416కోట్లు
- హ్యాంమ్ రోడ్లకు 3053కోట్లు
- రీజనల్ రింగ్ రోడ్డుకు 1525కోట్లు
- రాజీవ్ యువ వికాసానికి 5800 కోట్లు
- యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్కు 5000కోట్లు
- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాకు 4000 కోట్లు
- పంట బీమా పథకానికి 1886 కోట్లు
- మూసి రివర్ ఫ్రంట్ కు 1500కోట్లు
- ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్లు
- ఎంప్లాయిస్ హెల్త్ స్కీంకు 1056కోట్లు
- ఎస్సీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు 1500 కోట్లు

## జూన్ 2వ తేదీ నుంచి రూ.5 లక్షల జీవితబీమా..

**హైదరాబాద్, మార్చి 20:**

తెలంగాణ ప్రజల కోసం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం తీసుకువస్తున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ పథకం వల్ల రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా వర్తిస్తుందన్నారు. ఈ పథకాన్ని జూన్ 2వ తేదీ నుంచి అమలు చేస్తామని ఆయన వివరించారు. 2026-27 వార్షిక బడ్జెట్‌ను శుక్రవారం అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర వార్షిక బడ్జెట్ రూ. 3,24,234 కోట్ల అంచనాలతో రూపొందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల కోసం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల మేర ఈ బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు.




## బడ్జెట్‌లో ఆరు గ్యారంటీలకు ప్రాధాన్యం

**హైదరాబాద్, మార్చి 20:** తెలంగాణ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల అమలుకు ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం భారీ కేటాయింపులు చేసింది. ఆరు గ్యారంటీల అమలుకు మొత్తం రూ. 50,713 కోట్లు కేటాయిస్తున్నట్లు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇందులో రైతు భరోసా, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహ జ్యోతి, సన్న వడ్లకు కేటాయింపులు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

### కేటాయింపులు ఇవే..

- 6 గ్యారంటీలకు రూ.50,713 కోట్లు
- రైతు భరోసా - రూ.18,000 కోట్లు
- చేయూత - రూ.14,861 కోట్లు
- ఇందిరమ్మ ఇళ్లు - రూ.5,500 కోట్లు
- మహాలక్ష్మి పథకం - రూ.4,305 కోట్లు
- సన్న వడ్ల బోనస్ - రూ.3,500 కోట్లు
- గృహ జ్యోతి (200 యూనిట్లు ఉచిత విద్యుత్) - రూ.2,080 కోట్లు
- రాజీవ్ ఆరోగ్య శ్రీ - రూ.1,143 కోట్లు
- మహాలక్ష్మి పథకం కింద ఎల్పీజీ సబ్సిడీ - రూ.723 కోట్లు
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా - రూ.600 కోట్లు
- పవర్ సబ్సిడీ - రూ.14,000 కోట్లు
- బియ్యం సబ్సిడీ - రూ.3,000 కోట్లు
- కల్యాణ లక్ష్మి / షాది ముబారక్ - రూ.3,683
- విద్యార్థుల డైట్ ఛార్జీలు - రూ.2,170 కోట్లు
- స్కాలర్‌షిప్‌లు - రూ.4,343 కోట్లు
- తప్పనిసరి కార్యాలయ ఖర్చులు - రూ.2,323 కోట్లు



## 'ప్రజా క్షేమం - సామాజిక న్యాయం'

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 2026-27 తెలంగాణ బడ్జెట్‌లో 'ప్రజా క్షేమం - సామాజిక న్యాయం' అనే నినాదంతో ముందుకు సాగింది. సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సమ ప్రాధాన్యతనిస్తూ, వ్యవసాయం, విద్య, మౌలిక సదుపాయాలు తదితర రంగాలకు భారీగా నిధులు కేటాయించారు.

## నిర్ణీత గడువులోగా

# అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**5 రోజులలో సంగీత పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి**

**రామగిరి మండలం, మంథని పట్టణం పరిధిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

**రామగిరి, మంథని, జనోదయ:**

నిర్ణీత గడువులోగా చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం , మంథని పట్టణ పరిధిలో విస్తృతంగా పర్యటించారు.రామగిరి మండలం లోని కేజీబీవీ విద్యాలయం, నూతనంగా నిర్మించడానికి సిద్ధంగా ఉన్న తహసిల్దార్ భవన స్థలం కలెక్టర్ పరిశీలించారు.మంథని పట్టణం లోని సంగీత పాఠశాల,మున్సిపల్ కార్యాలయ, జూనియర్ బాయ్స్ స్కూల్,సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. మంథని పట్టణం లోని షెడ్యూలు కులాల బాలికల వసతి గృహం,ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి కేజీబీవీలో నూతనంగా ఏర్పాటు చేసిన మాడ్యులర్ కిచెన్ ను ప్రారంభించారు.స్టీమ్ రైస్ బాయిలర్, ఆటోమేటిక్ రోటి మేకర్, ఇడ్లీ బాయిలర్, ఎల్.పీ.జి గ్యాస్ లైన్,18 డైనింగ్ టేబుల్స్ లను సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. రామగిరి తహసిల్దార్ కార్యాలయం నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు.మంథని సంగీత స్కూల్ ప్రిన్సిపాల్ సూచనల మేరకు అభివృద్ధి పనులను 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో నూతనంగా చేపడుతున్న పురపాలక కార్యాలయ నిర్మాణ పనులు నిర్దిష్ట గడువు లోగా పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.మంథని లోని జూనియర్ బాయ్స్ స్కూల్లో పెండింగ్ ఉన్న చిన్న చిన్న నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి మంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు సన్నద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.గురుకుల పాఠశాలలో స్టేజి, డార్మటరీ, డైనింగ్ హాల్ వంటి అభివృద్ధి పనులు పూర్తి చేసామని, పాత స్కూలు భవనం, హస్టల్‌కు అవసరమైన మరమ్మతులు చేయించి పెయింటింగ్ వేయాలని కలెక్టర్ సూచించారు.కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రిన్నోవేషన్ భాగంగా పెయింటింగ్, అంతర్గత సిసి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల ఆసుపత్రి పనులు స్లాబ్ దశలో ఉన్నాయని వీటిని గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి తహసిల్దార్ సుమన్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, టిజిఎంఎస్ఐడిసి ఈఈ విక్రమ్, ఈఈ పంచాయతీ రాజ్ శంకరయ్య, ఏఈలు అనుదీప్,వరలక్ష్మి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# బడ్జెట్‌లో యువజన రంగానికి అన్యాయం

**○నిరుద్యోగ యువతకు న్యాయం ఎక్కడ?**

**○ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర**

**జనోదయ, గ్రేటర్ హైదరాబాద్**




తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో నేడు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ లో యువజన రంగానికి తీవ్రమైన అన్యాయం జరిగిందని, యువతపై ప్రభుత్వానికి బాధ్యత లేకుండా బడ్జెట్ ప్రవేశపెట్టిందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి తీవ్రంగా వ్యతిరేకించింది.శుక్రవారం హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో జరిగిన ఏఐవైఎఫ్ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగం, విద్య పూర్తిచేసిన యువతలో ఉన్న ఆందోళనలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. యువజనానికి జీరో ప్రాధాన్యం - బడ్జెట్‌కు జీరో న్యాయం చేశారని ఏద్దేవా చేశారు. లక్షలాది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలపై స్పష్టత లేదని, నిరుద్యోగ భృతి పై ఒక్క మాటలేదని, కాంట్రాక్ట్ ఉద్యోగాల తో యువత భవిష్యత్తు నాశనం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీలు ఉన్నా అవకాశాలు లేవని, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు అంటూ పరిమిత స్థాయిలో నిధులను దుర్వినియోగం చేస్తున్నారని దీనిలో యువత భాగస్వామ్యం పూర్తిగా లేదని వారు ఆరోపించారు.రాజీవ్ యువ వికాశ పథకం అధికార పార్టీ కార్యకర్తల పథకమని వారు విమర్శించారు.అదే విధంగా క్రీడా రంగానికి కేటాయింపులు పరిమితంగా ఉండడం వల్ల గ్రామీణ యువతకు అవకాశాలు తగ్గుతున్నాయన్నారు. గ్రామ స్థాయిలో క్రీడా మైదానాల కొరత, పేద క్రీడాకారులకు ప్రోత్సాహం లేకపోవడం, వ్యాపార క్రీడలకు ప్రాధాన్యం పెరగడం ఇవన్నీ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. విద్య ఇచ్చి ఉద్యోగం ఇవ్వకపోతే ఆ విద్యకు అర్థం ఏమిటి? అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ పై స్పష్టత లేదని, యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో నిరుద్యోగం అత్యంత కీలకమైనదన్నారు. చదువు పూర్తి చేసుకున్న లక్షలాది యువత ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు. అయితే నియామకాలలో ఆలస్యం, స్పష్టతలేమి, వాయిదాలు యువతలో నిరాశను పెంచుతున్నాయని. ఈ పరిస్థితిలో ప్రభుత్వం బడ్జెట్‌లో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించకపోవడం బాధాకరమన్నారు. జాబ్ క్యాలెండర్ అంటే ఒక సంవత్సరంలో ఏ శాఖలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నారు, నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుంది, పరీక్షలు ఎప్పుడు జరుగుతాయి, ఫలితాలు ఎప్పుడు ప్రకటిస్తారు అనే పూర్తి సమాచారాన్ని ముందు గానే ప్రకటించడం. ఇది యువతకు దిశానిర్దేశం చేసే మార్గదర్శక పథ కం లాంటిది.గత ప్రభుత్వం లాగే ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఇలాగే పాలన కొనసాగితే యువత కాంగ్రెస్‌ను ఓడించడం ఖాయమన్నారు. ఈ బడ్జెట్ తీవ్ర నిరాశజనకమని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ టి.సత్య ప్రసాద్, మహేందర్,బిజ్జ శ్రీనివాసులు,యుగంధర్ పాల్గొన్నారు.

# దళితులపై వివక్షను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం

**●దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా రెండవ మహాసభను విజయవంతం చేయండి**

**●దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా**

**జనోదయ, హనుమకొండ, మార్చి 20:** దళిత హక్కుల పోరాట సమితి రెండవ మహాసభ మార్చి 22 రోజున హనుమకొండ జిల్లా పార్టీ కార్యా లయం బాలసముద్రంలో జరుగును. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే పోతురాజు సారయ్య,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ . సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్. డి హెచ్ పి ఎస్ జిల్లా నిర్మాణ బాధ్యులు కొట్టేపాక రవి.ఇతర నాయకులు.పాల్గొననున్నారు. హసన్ పర్తి మండల కేంద్ర పరిధిలో ఉన్న కోమటిపల్లి, దేవన్నపేట్ గ్రామంలో రెండోవ హనుమకొండ జిల్లా మహాసభ విజయవతం కై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దళిత హక్కుల పోరాట సమితి హనుమ కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా మాట్లాడుతూ. స్వాతంత్రం వచ్చి దాదాపు 76 సంవత్సరాలు గడిచిన కూడా. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు ఒరగబెట్టింది ఏమీ లేదు అని ఆయన మండిపడ్డారు. దళితులపై దాడులు ఆగలేదు. ప్రతి గ్రామంలో. మండలాల్లో. జిల్లాలో. రాష్ట్రాల్లో దళితులపై దాడులు చేస్తూనే ఉన్నారు. దళితుడు వార్డ్ మెంబర్ అయినా. సర్పంచ్. కార్పొరేటర్. ఎమ్మెల్యే. మంత్రి అయినా దళితుడు ఎంత గొప్ప వ్యక్తి అయిన వివక్షత పోవట్లేదు దాడులు ఆగట్లేదు. దళితులను చంపుతున్నారు కులం పేరుతో దూషిస్తున్నారు అంటరానితనమని హింసిస్తున్నారు దళితులకు ఉన్న టువంటి ఆస్తులను కూడా లాగేసుకుంటున్నారు ఇవన్నీ జరుగుతున్న కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టలేకపోతున్నారు. అలాంటివి జరగకుండా అరికట్ట లేకపోతున్నారు. ఈ విషయాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయి. రానున్న రోజుల్లో దళితులంతా ఒకటై ప్రభుత్వాలకు బుద్ధి చెబుతామని ఆయన అన్నారు.మరియు ప్రతి రాష్ట్ర ,కేంద్ర బడ్జెట్లో 20 శాతం నిధులను బడ్జెట్లో దళితులకు కేటాయించాలని, కేటాయించిన నిధులను పూర్తిగా దళితుల అభివృద్ధికి దళితుల సంక్షేమానికి, ఉపయోగించాలని ఆయన డిమాండ్ చేశారు. దళితులకు కేటాయించిన నిధులను దారి మళ్లిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, దళితులకు ప్రవేట్ రంగాలలో కూడా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను విడుదల చెయ్యాలని మరియు ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ అప్లికేషన్ చేసుకునే విధంగా అవకాశం కల్పించాలని ఆయన అన్నారు.దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టినటువంటి అంబేద్కర్ హస్తం కింద 12 లక్షల రూపాయలు ఇస్తానన్నారు ఇప్పటి వరకు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టలేదు ఈ అసెంబ్లీ బడ్జెట్లో అంబేద్కర్ హస్తం కింద 12 లక్షల నిధులను ప్రత్యేకంగా దీనికి కేటాయించి దళితుల పక్షపాతిగా ఉండాలని కాంగ్రెస్ పార్టీని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల ఉపాధ్యక్షులు బోడిగే కమలాకర్. రాజారపు దేవయ్య. రాజారపు శ్రీను. సందెల చిన్న కొమురమ్మ. సందెల లక్ష్మి. సందెల కళ్యాణి. సందెల జగన్. సందెల మోహన్. సందెల బిక్షపతి. కదారి కోటి. నమిండ్ల కుమార్. నమిండ్ల నరేష్. నమిండ్ల అన్నమయ్య పాల్గొన్నారు



# విద్యార్థులు చదువులో రాజీ పడొద్దు

**ఎంచుకున్న లక్ష్యం దిశగా కృషి చేయాలి**

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనోదయ,జనగాం, మార్చి 20:**

విద్యార్థులు చదువులో రాజీ పడొద్దని, ఎంచుకున్న లక్ష్యాల దిశగా కృషి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను కలెక్టర్ సందర్శించి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, మూత్రశాలలను పరిశీలించి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు, పాఠశాలలో కల్పిస్తోన్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అలాగే తరగతి గదులు, కంప్యూటర్ విద్య, విద్యార్థుల హాజరు వంటి అంశాలను పర్యవేక్షించి, పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**పాఠాలు బోధించిన కలెక్టర్..**

ముఖ్యంగా 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బోధన విధానం, హిందీ, ఇంగ్లీష్, గణితం, సైన్స్ వంటి విషయాల్లో విద్యార్థుల ప్రగతిని పరీక్షించి, 9 వ తరగతి విద్యార్థులకు గణితంలోని పలు



అంశాలపై సులభమైన పద్ధతి ద్వారా కలెక్టర్ విద్యార్థులకు పాఠాలు బోధించారు. 10వ తరగతి విద్యార్థుల కు ప్రత్యేకంగా వార్షిక పరీక్షల దృష్ట్యా రివిజన్ (పునర్విమర్శ) తరగతులను పక్కాగా నిర్వహించాలని సూచించారు.

**శుభ్రతను పాటించాలి...**

పాఠశాలలో పరిశుభ్రత, తాగునీటి వసతులపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశమై బోధనలో నాణ్యత పెంచాలని, ప్రతి సబ్జెక్టులో విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు గణితంలో మౌలిక అంశాల పట్ల స్పష్టత కల్పించాలని, అలాగే పాఠశాలలో ఎన్సీసీ కార్యక్రమాలు చేపట్టి, విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.పరిశీలనలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్‌ను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**జనోదయ,హనుమకొండ, మార్చి 20:**



రాష్ట్ర ప్రభుత్వం తరుపున శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపె ట్టిన బడ్జెట్లో ఉమ్మడి వరం గల్ జిల్లాను విస్మరించారని సీ పీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పేర్కొ న్నారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టి న బడ్జెట్ పై ఆయన స్పందిస్తూ... రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌పై పెట్టిన శ్రద్ధ రాష్ట్ర రెండవ రాజధానిగా హైదరాబాద్ కు దీటుగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామని ప్రకటించినప్పటికీ వరంగల్ పై దృష్టి పెట్టలేదని ఆయన విమర్శించారు.వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు, కొత్త ప్రాజెక్టులు,పరిశ్రమల ఊసే లేదని తెలిపారు. అలాగే దేవాదుల ఎత్తిపోతల పథకం సకాలంలో పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించలేని, పేదల పెన్నిధి అయిన వరంగల్ ఎంజీఎంకు అవసరమైన నిధులు కేటాయించలేదని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన నిరుద్యోగ భృతి అంశాన్ని ప్రస్తావించకుండా మరోసారి గత ప్రభుత్వాల మాదిరిగానే నిరుద్యోగులను మోసం చేశారని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల అర్హులైన మహిళలకు రూ. 2500 వారి ఖాతాలో జమ చేస్తామన్న హామీ నెరవేర్చలేదని పేర్కొన్నారు. అలాగే రైతులను ఆదుకునేందుకు రైతు భరోసా సకాలంలో అందించడం లేదని తెలిపారు. వరంగల్ నగరంలోని మురికి వాడల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక బడ్జెట్లో లేదని తెలిపారు.

# పది పరీక్షలు లేనట్లే?

## ❍ప్రస్తుతం దేశమంతా +2 విధానం అమల్లో ఉంది
## ❍పది పరీక్షలపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం

- ఈ-కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో చట్టప్రకారమే ముందుకెళ్తాం
- తొందరపడితే టెక్నికల్ రీజన్స్‌తో కోర్టు తిరస్కరించే ప్రమాదం
- కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారు
- తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలి
- కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన
- తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.3.47లక్షల కోట్ల అప్పులు చేశాం
- కేసీఆర్ చేసిన అప్పులను తీర్చేందుకే అప్పులు చేయాల్సి వచ్చింది
- మంత్రి అజారుద్దీన్, కోదండరాం ఎమ్మెల్సీ కోసం సుప్రీంకోర్టు సూచన మేరకు తెలంగాణ గవర్నర్‌ను సంప్రదిస్తాం
- ఎంపీటీసీ, జడ్పీటీసీలను తొలగించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలి
- ఇప్పుడున్న జిల్లాలు మండలాల్లో ప్రస్తుతం ఎలాంటి మార్పులూ ఉండవు
- విద్యాశాఖ కమిషన్ రిపోర్టును కేకే కమిటీకి రిఫర్ చేశాం
- జీవన్ రెడ్డి అంశాన్ని టీపీసీసీ చీఫ్ చూసుకుంటారు

పదో తరగతి పరీక్షలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ఇకపై పదో తరగతి పరీక్షలు లేనట్లే'నని చెప్పారు. ప్రస్తుతం.. దేశమంతా ౦2 విధానం అమల్లో ఉందని ప్రస్తావించారు.

కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారని ఆరోపించారు. తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలన్నారు .కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన చేశారని ఎద్దేవా చేశారు. ఆ తప్పులు తాము చేయలేమన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.3.47లక్షల కోట్ల అప్పులు చేశామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పుల ను తీర్చేందుకే తామీ అప్పులు చేయాల్సి వచ్చిందని ప్రస్తావించారు.



**హైదరాబాద్, మార్చి 20 :**

పదో తరగతి పరీ క్షలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. 'ఇకపై పదో తరగతి పరీక్షలు లేనట్లే'నని చెప్పారు. ప్రస్తు తం.. దేశమంతా +2 విధానం అమల్లో ఉందని ప్రస్తావించారు. తమది వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ మీడియా పా యింట్‌లో సీఎం రేవం త్‌రెడ్డి శుక్రవారం చిట్‌చాట్ చేశారు. ఫార్ములా ఈ-కార్ రేస్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో చట్టప్రకారమే ముం దుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము తొంద రపడితే టెక్నికల్ రీజన్స్‌తో కోర్టు తిరస్కరించే ప్రమాదముందని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో న్యాయ స్థానంలో ఊరట లభించ లేదన్నారు. చక్రధర్ గౌడ్.. హరీశ్‌రావుపై పెట్టిన ఫోన్ ట్యాపింగ్, వేధింపుల కేసులో ఆయనకు రిలీఫ్ లభించిందని ప్రస్తావించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనను విచారణకు రమ్మని నోటీసులిస్తే హాజరవుతానని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో విచారణ పూర్తి కాకుండా చర్యలు తీసుకోలేమని అన్నారు. కేసీఆర్ బయటకు రాకుండా గృహ నిర్బంధం చేశారని ఆరోపించారు. తెలంగాణ జాతిపిత ఎవరో ప్రజలు డిసైడ్ చేయాలన్నారు.ఏ గ్యారంటీ ఎప్పుడు అమలు చేయాలో తమ దగ్గర ప్రణాళిక ఉందని సీఎం రేవంత్ క్లారిటీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో అప్పులు, తప్పులు కప్పిపుచ్చి పాలన చేశారని ఎద్దేవా చేశారు. ఆ తప్పులు తాము చేయలే మన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ. 3. 47లక్షల కోట్ల అప్పులు చేశామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులను తీర్చేందుకే తామీ అప్పులు చేయా ల్సి వచ్చిందని ప్రస్తావించారు. ఈ 26 నెలల్లో రూ. 3. 3 లక్షల కోట్లు కేసీఆర్ హయాంలో చేసిన అప్పుల్నే తమ ప్రభుత్వం తీర్చిం దని చెప్పుకొచ్చారు. ఒక్క ఎకరాకు నీరు ఇవ్వకపోయినా రూ. 44 వేల కోట్ల కాళేశ్వరంపై అప్పు తీర్చా మన్నారు. హిల్టు టీడీఆర్ భూ బదలా యింపులపై మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ఏ విచారణ కోరినా చేపట్టేందుకు సిద్ధమని స్పష్టం చేశారు సీఎం.ఇండస్ట్రీకు చెందిన మొత్తం భూములు అమ్మినా లక్ష కోట్ల రూపాయలు రావని ముఖ్యమంత్రి తెలిపారు. హిల్టులో ఐదు లక్షల కోట్ల రూపాయల అవినీతి ఎలా జరిగిందని ప్రశ్నించారు. మంత్రి అజారుద్దీన్, కోదండరాం ఎమ్మెల్సీ కోసం సుప్రీం కోర్టు సూచన మేరకు తెలంగాణ గవర్నర్‌ను సంప్రదిస్తామని తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలను తొలగించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. ఇప్పుడున్న జిల్లాలు మండలాల్లో ప్రస్తుతం ఎలాంటి మార్పులూ ఉండవని ఆయన స్పష్టం చేశారు. విద్యాశాఖ కమిషన్ ఇచ్చిన రిపోర్టును కేకే కమిటీకి రిఫర్ చేశామని పేర్కొన్నారు. భూముల అమ్మకానికి కాంగ్రెస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని సీఎం స్పష్టం చేశారు. భూములు అమ్మితే వచ్చిన డబ్బులను సొంతానికి వాడుకోవడానికి తాము వ్యతిరేకమన్నారు. మూసీ విషయంలో ఆగేది లేదన్నారు. నష్టపోయిన వారిని ఎలా ఆదు కోవాలో ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకుంటామని తెలిపారు. ఢిల్లీకి ఎన్నిసార్లు వెళ్లానో లెక్కపెట్టిన వాళ్లు తాను ఎన్ని నిధులు తెచ్చానో కూడా లెక్కపెట్టాలని హితవు పలికారు. గాంధీ మనుమడు కూడా ఒక పౌరుడేనని.. ప్రస్తుతం ఆయనా బీఆర్ఎస్ ట్రాప్‌లో పడ్డారని అన్నారు. డ్రగ్స్ అంశంలో ఇంత జరుగుతుంటే.. బీజేపీ నేతలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలను తిడితే బీజేపీ ఎందుకు మాట్లాడు తోందని నిలదీశారు. ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకే ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారని అన్నారు. తనను సీఎంగా అంగీకరిస్తున్న మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. జీవన్ రెడ్డి అంశాన్ని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చూసుకుంటారన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్న ప్రభుత్వం

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**జనోదయ,నర్సంపేట,మార్చి 20:** రైతులు పండించిన మొక్కజొన్నకు సరైన ధర లభించేలా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. వరంగల్ జిల్లాలోని నర్సంపేట మార్కెట్ యార్డ్‌లో తెలంగాణ మార్క్‌ఫెడ్, నర్సంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించడంతో పాటు తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. మొక్కజొన్నలో తేమ శాతం (మాయిశ్చర్) 14 శాతానికి మించకుండా ఉండాలని తెలిపారు.క్వింటాల్‌కు రూ. 2400 ధర ప్రభుత్వం నిర్ణయిం చిందని కలెక్టర్ పేర్కొన్నారు.రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని సూచించారు. రైతులకు సమయానికి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకో వాలని పేర్కొన్నారు.మార్కెట్ యార్డ్‌లో తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు, షెడ్లు వంటి మౌలిక వసతులు కల్పించి రైతులకు అనుకూల వాతావరణం ఏర్పా టు చేయాలని తెలిపారు.కార్యక్రమంలో నర్స ంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలా యి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధి కారి అనురాధ, జిల్లా మార్కెటింగ్ అధి. కారి సురేఖ, డిసిఓ నీరజ, డిఎం మార్క్ ఫెడ్ రంజిత్ రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

### ఎంజీఎం సూపరిండెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రా రెడ్డి



**జనోదయ, ఎంజీఎం, మార్చి 20:** ఉత్తర తెలంగాణలో గుండెకాయ లాంటి ఎంజీఎం ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు వైద్య చికిత్సలు అందించడంలో ఎంజీఎం ఉద్యోగులందరూ శక్తి వంచన లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి కోరారు.శుక్రవారం ఎంజీఎం హాస్పిటల్ లో వరంగల్ టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు గజ్జెల రాంకిషన్, రవికుమార్‌లు పదోన్నతి పొందిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎంజీఎంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేసిన టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ అని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యాలయాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

### కలెక్టర్ దీపక్ కుమార్

**జనోదయ,బెల్లంపల్లి, మార్చి 20:** మంచిర్యాల జిల్లా నెన్నల్ మండల కేంద్రంలో చేపడుతున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలు, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని, నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. మండల కేంద్రంలోని చిత్తాపూర్ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను పరిశీలించారు.



విద్యార్థినీల ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని ఆదేశించారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

# నల్లాలకు బిరుడాలు బిగించండి

### మునిసిపల్ కమిషనర్ మనోహర్



**జనోదయ, మంథని:** మంథని మున్సిపాలిటి పరిధిలోని ప్రజలు ఇంటి నల్లాలకు బిరడాలు (అన్, ఆఫ్), నల్లా మిషన్ భగీరథ నల్లాలకు బిరడాలు (అన్, ఆఫ్) పెట్టుకుని తగు జాగ్రత్తలు పాటించాలని మంథని మునిసిపల్ కమిషనర్ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు.మీ ఇంటి నల్లాల సంపులు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంతో పేరుక పోయిన నాచు,మట్టి, మురికి వల్ల నల్లాల ద్వారా మురికి నీరు,నీరు వాసన వచ్చే ప్రమాదములు ఉన్నవని సూచించారు. అలాగే త్రాగు నీరు వృధాగా పోతున్నాయని తమ దృష్టికి వచ్చిందని వేసవి కాలము దృష్టిలో ఉంచుకొని త్రాగు నీటిని పొదుపుగా వాడుకొని తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల మున్సిపల్ చట్ట ప్రకారం జరిమాన విధించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# జర్నలిస్టులకు మొండిచేయి

**●బడ్జెట్‌లో ప్రస్తావన ఏది?**

**●ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల మాట ఉత్తదేనా?**

**●జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి**

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజంలో కీలకమైన జర్నలిస్టులకు ప్రభుత్వం బడ్జెట్‌లో మొండిచేయి చూపింది. ఇండ్ల స్థలాల విషయంలో త్వరలోనే తీపి కబురు చెబుతామని, ఉద్యోగులతో సమానంగా హెల్త్‌కార్డులు ఇస్తామని పదేపదే చెప్పిన సర్కారు బడ్జెట్‌లో మాత్రం వాటి ఊసే ఎత్తలేదు.



**జనోదయ:హైదరాబాద్**

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ సమాజంలో కీలకమైన జర్నలిస్టులకు ప్రభుత్వం బడ్జెట్‌లో మొండిచేయి చూపింది. ఇండ్ల స్థలాల విషయంలో త్వరలోనే తీపి కబురు చెబుతామని, ఉద్యోగులతో సమానంగా హెల్త్‌కార్డులు ఇస్తామని పదేపదే చెప్పిన సర్కారు బడ్జెట్‌లో మాత్రం వాటి ఊసే ఎత్తలేదు. కనీసం జర్నలిస్టుల ప్రస్తావన కూడా బడ్జెట్‌లో ఎక్కడా లేకపోవడం పట్ల పాత్రికేయ సంఘాలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. గతంలో కేసీఆర్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి ఏటా బడ్జెట్‌లో రూ.100 కోట్ల చొప్పున కేటాయించిన విషయం తెలిసిందే.చనిపోయిన పాత్రికేయుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడంవంటి చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వంపైనా జర్నలిస్టులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం కన్నా మెరుగైనవిధంగా జర్నలిస్టుల సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం పట్టించుకుంటుందని ఆశించిన జర్నలిస్టుల ఆశలు నీరుగారిపోయాయి.జర్నలిస్టులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా బడ్జెట్‌లో ప్రస్తావించలేదు.

**జర్నలిస్టులను విస్మరించడం తగదు : జర్నలిస్టుల సంక్షేమ సంఘం**

బడ్జెట్‌లో జర్నలిస్టులకు సంబంధించి ఎలాంటి ప్రస్తావన లేదని జర్నలిస్టుల సంక్షేమ సంఘం మండిపడింది.జర్నలిజం అనేది ఒకటి ఉందనే విషయాన్నే ప్రభుత్వం మరచిపోవడం దారుణమని జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణా రెడ్డి మండిపడ్డారు. మీడియా అకాడమీ గురించి కూడా బడ్జెట్లో ప్రస్తావించలేదని, నిధులను కేటాయించకుండా సంక్షేమ కార్యక్రమాలను ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ప్రస్తావన కూడా ఎక్కడా లేదని ఆవేదన వ్యక్తంచేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటైనప్పటి నుంచి జర్నలిస్టులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని, ఇంత నిర్లక్ష్యంగా ఉన్న ప్రభుత్వం మరొకటి లేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కూడా డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరినా సరార్ స్పందించలేదన్నారు. బడ్జెట్‌పై వేలాది మంది జర్నలిస్టులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వెల్లడించారు.

ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లుతున్న మీడియా పట్ల రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదని ఇప్పటికైనా ప్రభుత్వం బడ్జెట్‌లో జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. వెంటనే జర్నలిస్టులకు 30 లక్షల బీమా సౌకర్యంతోపాటు అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం రూ.500 కోట్ల నిధిని ప్రకటించాలని మానసాని కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.పేరుకే జర్నలిస్టుల మీద ప్రేమను ఒలకబోస్తూ జర్నలిజం అంటే కేవలం కొన్ని భజన మీడియాలే అనుకుంటూ యావత్ పాత్రికేయాన్ని నిర్లక్ష్యం చేయడం తగదన్నారు.ఈ విషయంలో వెంటనే జర్నలిస్టులు, సంఘాలంతా ఖండించి జర్నలిస్టుల పక్షాన పోరాటం చేసి హక్కులను సాధించుకోవాలన్నారు.జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు,సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రభుత్వం దగ్గర స్పష్టమైన విధానమే లేదని, కేవలం మభ్యపెడుతూ కాలం గడుపుతూ వస్తోందని ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.బడ్జెట్‌లో జర్నలిస్టుల నిర్లక్ష్యంపై ప్రభుత్వ వైఖరిని గట్టిగా ఎండగడతామన్నారు.

# సామాజిక బాధ్యతను నెరవేర్చిన పట్టణ పోలీసులు

**జనోదయ, మందమర్రి మార్చి 20:**




పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో సాధారణ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా రోడ్డు పై గల ప్రమాదకర గుంతను పూడ్చి, పోలీసులు తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. పట్టణంలోని కోల్ బెల్ట్ ప్రధాన రహదారిపై శుక్రవారం పోలీసులు పాట్రోలింగ్, వాహనాల తనిఖీలు చేపడుతున్న సమయంలో, పట్టణంలోని పాలవాగు సమ్మక్క – సారలమ్మ జాతరకు వెళ్లే దారికి మూల తిరుగుడు వద్ద రోడ్డు అంచున ప్రయాణికులకు ఇబ్బందిగా ఉన్న ఒక లోతైన గుంతను గమనించారు. రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనదారులు ఈ గుంతను గమనించక ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని భావించిన పోలీసులు, ఆలస్యం చేయకుండా గుంతను పూడ్చే చర్యలు చేపట్టారు. వెంటనే జేసీబీ యంత్రాన్ని తీసుకువచ్చి, రోడ్డు పక్కన ఉన్న మట్టి, రాళ్లతో ఆ గుంతను పూర్తిగా పూడ్చివేశారు. పోలీసుల సమయస్ఫూర్తి వల్ల జరగబోయే పెద్ద ప్రమాదం తప్పిందని పోలీసుల చర్య పై హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజలు వారిని అభినందించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ గోపతి నరేష్ మా ట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల ప్రాణాలను కాపాడటం సైతం తమ బాధ్యతే అని తెలిపారు. రాత్రి వేళల్లో ఈ గుంత వల్ల వాహ నదారులు కిందపడే ప్రమాదం ఉందని గుర్తించి, వెంటనే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.

# జనగణన విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**మంచిర్యాల : జనోదయ**

జనగణన–2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల కలెక్టరేట్లో జనగణన ప్రక్రియ, యాప్ నిర్వహణపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేయబోయే సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు జనాభా లెక్కల ప్రాతిపదిక ఉపయోగపడుతుందని, జనగణన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

# మంగపేట రైల్వే గేట్ వద్ద ప్రాణాపాయంపై ఆందోళన

**రైల్వే గేట్ వద్ద నిలిచిన అంబులెన్స్**

**ఓవర్ బ్రిడ్జ్ కోసం ప్రజల డిమాండ్**

**జనోదయ : గంగాధర మార్చి 20:**



గంగాధర మండలం మంగపేట గ్రామ శివారులో జగిత్యాల-- కరీంనగర్ జాతీయ రహదారిపై రైల్వే గేట్ పడడంతో ట్రాఫిక్ తీవ్రంగా నిలిచిపోయింది. ఈ సమయంలో పేషెంట్‌తో కరీంనగర్ ఆసుపత్రికి వెళ్తున్న అంబులెన్స్ గేట్ వద్ద నిలిచిపోవడం కలకలం రేపింది. ప్రతిరోజూ వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారిపై రైలు రాకపోకల సమ యంలో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. అత్యవసర సేవలకు కూడా అంతరాయం కలుగుతుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగపేట వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మించాలని సంవత్సరాలుగా డిమాండ్ ఉన్నప్పటికీ చర్యలు లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమస్యపై స్పందించి ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**రంజాన్ పర్వదినం సందర్భంగా**

# ఈద్గాహ్‌ల సందర్శన

**బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష**



**జనోదయ, మంథని:**

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రంజాన్ పర్వదినం సందర్భంగా జరగనున్న ప్రార్థనలను దృష్టిలో ఉంచుకుని ఈద్గాహ్ ప్రాంగణాలను ఏసీపీ, సీఐ,ఎస్ఐ పోలీస్ అధికారులు సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సంబంధిత విభాగాల సిబ్బందితో కలిసి సమగ్రంగా పరిశీలించారు.ప్రార్థనలకు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని సూచించారు.ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్ సదుపాయాలు, మహిళలు మరియు వృద్ధులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి శాంతియుతంగా పర్వదినాన్ని జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రాజకీయ జోక్యంతో సింగరేణి కనుమరుగు

**-సింగరేణి పరిరక్షణకు సమ్మె పోరాటాలకు సిద్ధం-**
**-ఏఐటియుసి నాయకులు సీతారామయ్య, రాజ్ కుమార్**

**జనోదయ, మందమర్రి మార్చి 20:** రాష్ట్ర ప్రభుత్వం అసమర్ధత, నియంత పాలన మూలంగా సింగరేణి సంస్థ సింగరేణి కార్మికుల ఉనికి రాబోయే రోజుల్లో ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్‌లు అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవ్ సింగరేణి బస్సు జాత శుక్రవారం ఏరియాకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏరియాలోని కేకే 5 గని పై యూనియన్ ఆధ్వర్యంలో ద్వార సమావేశం నిర్వహించి, అనంతరం బస్సు జాత మోటార్ సైకిల్ ర్యాలీతో పట్టణంలోని ప్రాణహిత కాలనీ, 3వ జోన్, 2వ జోన్ తదితర కార్మిక కాలనీల గుండా కొనసాగింది. అనంతరం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, సింగరేణి కార్మికులకు రాబోయే రోజుల్లో చాలా క్లిష్ట పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం సింగరేణి సంస్థ ఆర్థిక దోపిడీకి గురి అవుతున్నదని ఆరోపించారు. సింగరేణిలో రాజకీయ జోక్యం వలన ఆర్థిక దోపిడీ జరుగుతున్నదని వివరించారు. సింగరేణి యాజమాన్యం కార్మికులపై అధిక పని భారం మోపుతుందని మండిపడ్డారు. గతంలో సింగరేణి సంస్థకి సంబందించిన విషయాల్లో కేవలం కార్మిక సంఘాల పాత్ర మాత్రమే కీలకంగా ఉండేదని, కానీ ప్రస్తుతం సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వం చేతిలో కీలు బొమ్మగా మారి, సంస్థ ఆర్థికంగా దీవాలా తీసిందని ఆరోపించారు. ప్రస్తుతం సింగరేణి సంస్థలో కొత్త బొగ్గు గనులు లేకపోవడం వలన సంస్థ మనుగడ కోల్పోయే అవకాశం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసమర్ధత, రాజకీయ జోక్యం వలన సింగరేణి సంస్థ కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నదని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వారి విధానాలు మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో సింగరేణి లో ఉన్నటువంటి



అన్ని కార్మిక సంఘాలను, కార్మికులను ఏకం చేసి నిరవధిక సమ్మె చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వైవి రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ గారు బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ గారు, బ్రాంచి అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, రామకృష్ణాపూర్ బ్రాంచి ఉపాధ్యక్షుడు ఇప్పకాయల లింగయ్య,సిపిఐ జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ, సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గ రాజ్, అసిస్టెంట్ కార్యదర్శి బండారి రాజేశం,ఏరియా నాయకులు ఎగ్గెటి రాజేశ్వర్ రావు, ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ ఎస్ శివకృష్ణ,కేకే 5 గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ కుమార్, సివిల్ డిపార్ట్మెంట్ పిట్ కార్యదర్శి కల్వల శ్రీనివాస్, అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులు, యూనియన్,సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజ్ డమ్ హై స్కూల్

# మెడికో విద్యార్థులకు ఘన సన్మానం

**-విద్యార్థులు బాల్య దశ నుండే క్రమశిక్షణను కలిగి ఉండాలి**
**-పాఠశాల డైరెక్టర్ జావేద్**

**జనోదయ : వరంగల్ ప్రతినిధి**

2022-2023 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన ఇద్దరు విద్యార్థినిలు 2025 నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించి ఎంబిబిఎస్‌లో సీట్లు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు.శరదృతి ఉత్తమ ర్యాంకును సాధించి కాకతీయ మెడికల్ కాలేజీ వరంగల్‌లో, ముత్తినేని అంకిత ఆదిలాబాద్ లోని రిమ్స్ కాలేజీలో ప్రవేశాలు పొందినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్ మాట్లాడుతూ.. విద్యార్థులు బాల్య దశ నుండే క్రమశిక్షణను కలిగి తల్లిదండ్రుల పట్ల అభిమానం, ఉపాధ్యాయుల పట్ల గౌరవంతో విద్యను ఆర్జించినప్పుడే అనుకున్న ఫలితాలు సాధిస్తారని, దీనికి నిదర్శనమే మా ఈ విద్యార్థుల ఫలితాలని తెలుపుతూ.. ఎంబిబిఎస్‌లో ప్రవేశాలు పొందిన విద్యార్థులను అభినందించారు. చాలినంత సన్నాహం పైనే విజయం ఆధారపడి ఉంటుందని అది లేనట్లయితే అపజయం తధ్యమని పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్ పేర్కొన్నారు.



విద్యార్థులు క్రమశిక్షణ తో తమ కన్న తల్లిదండ్రుల, గురువుల మాటలు వింటూ తమ ప్రతిభను సానబెట్టుకుంటూ, క్రమక్రమంగా అభివృద్ధి చెందాలని తద్వారా తాము కోరుకున్న రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మెడికో విద్యార్థిని శరదృతి మాట్లాడుతూ.. నర్సరీ నుండి 10వ తరగతి వరకు తాను ఈ పాఠశాలలోనే చదువుకున్నానని తనకోసం అనునిత్యం పాటుపడిన తల్లిదండ్రులకు, వెన్నంటి ఉండి ప్రోత్సహించిన గురువులకు సదా రుణపడి ఉంటానని, వైద్య వృత్తిలో రాణించి పేదవారికి సేవ చేస్తానని తెలియజేశారు. మరో మెడికో అంకిత మాట్లాడుతూ.. ఏకాగ్రతతో చదివితే ఫలితాలు వాటంతటవే వస్తాయని, విద్యార్థులు మొబైల్ ఫోన్ లకు, టీవీలకు దూరమై పుస్తకాల వైపు మన మనసును కేంద్రీకరించినప్పుడే అనుకున్న గమ్యం సాధిస్తారని, తన విజయ రహస్యం ఇదేనని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉంటూ, సక్రమ మార్గంలో పయణిస్తూ తమ కన్న తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, తమ పిల్లల ద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావేద్, అకాడమిక్ ఇన్చార్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, ఇన్చార్జి హారిక, మెడికో విద్యార్థినిలు శరదృతి, హారిక, అంకిత, తల్లిదండ్రులు భీమ్ సింగ్, సోమేశ్వర్, ఉపాధ్యాయులు వీరభద్రయ్య, రాము, ఇలియాస్, శివరాజ్, కుమార్, రఘుపతి రెడ్డి, ఎల్ రవీందర్, బి రవీందర్, సుమన్, మధు, మంజుల, శ్రీలత, ఆదిత్య లు పాల్గొన్నారు.

## కాసిపేటలో రాళ్ల వాన బీభత్సం



**జనోదయ,బెల్లంపల్లి, మార్చి 20:** బెల్లంపల్లి నియోజకవర్గంలో కాసిపేట మండలంలో శుక్రవారం కురిసిన రాళ్లవాన బీభ త్సం సృష్టించింది. గంట వరకు ఈదురు గాలులు, రాళ్లతో కూడిన భారీ వర్షం రైతాంగాన్ని అతలాకుతలం చేసింది. కాసిపేట మండలంలోని సెంట్రల్ పాడ్ గ్రామంలో దాడి పెంటయ్యకు చెందిన ఇంటిపై రేకులు ధ్వంసమయ్యాయి. మొక్కజొన్న పంట నేల మట్టమైంది. భారీ ఈదురు గాలులతో పంటలన్నీ నేల మట్టమై తీవ్ర నష్టం వాటిల్లింది.

## నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



**జనోదయ,బెల్లంపల్లి, మార్చి 20:**

బెల్లంపల్లి పట్టణంలోని 30 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు శుక్రవారం పి ఈ టి రాజ్ మహమ్మద్ రంజాన్ తోఫాలను అందజేశారు. ప్రతి ఏడాది లాగానే ఈసారి కూడా స్వీడన్ దేశంలో ఉంటున్న తన పూర్వ వానినికేతన్ విద్యార్థి రేగుల అనిల్ కుమార్ పంపిన రూ 25000 ఆర్థిక సహాయంతో ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా ను అందించడం జరిగిందని పి ఈ టి రాజ్ మహమ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చక్రపాణితో పాటు అజయ్ పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190




Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208. RNI No - APTEL/2022/81596 .. Cell No - 8074124190 .... Printed At SUNDAY PRINTING PRESS,Rangareddy, Hyderabad - 500072 ..Cell No - 7386045673

# ప్రకృతి మిత్ర ఆధ్వర్యంలో
# ఘనంగా ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

**జనోదయ : మంచిర్యాల:**
మంచిర్యాల కలెక్టరేట్ రోడ్డులోని "ప్రకృతి మిత్ర" స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెదురు, కర్ర, గడ్డి,మట్టి తో చేసిన పలు పిచ్చుకల గూళ్ళను, మట్టి పాత్రలు, వాటి, ఆహారం అయిన జొన్న గొలుసులు, ధాన్యాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. పిచ్చుకల సంరక్షణకు సంబంధించి ప్లకార్డులను ప్రదర్శించారు. పిచ్చుకల సంరక్షణ అందరి బాధ్యత అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి మిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ 2024 లో ప్రారంభించిన ప్రకృతి మిత్ర సంస్థ ఉద్దేశాలను తెలుపుతూ భూగోళం మీద ఉన్న ప్రతి పౌరుడు పర్యావరణాన్ని నష్టం కలిగించని జీవన విధానాన్ని అలవర్చుకొని ప్రకృతి మిత్రులుగా మారాలని సూచించారు. ఎండాకాలంలో పిచ్చుకల సంరక్షణ కోసం ఇంటి గోడలపై, వీలైన ప్రదేశంలో మట్టి పాత్రలో నీళ్లు, గింజలు ఏర్పాటుచేసి కాపాడాలని, పక్షులను కాపాడితే ప్రకృతిని కాపాడినట్లే నని,ఒక చెట్టు నాటితే అనేక పక్షులకు ఇల్లు కట్టినట్టే నని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంచిర్యాల నగర పాలక సంస్థ 11 వ డివిజన్ కార్పొరేటర్ సుదమల్ల హరికృష్ణ మాట్లాడుతూ పిచ్చుకలు ఉన్న ప్రదేశం లో పరిసరాలు శుభ్రంగా ఉంటాయన్నారు. పిచ్చుకలు హాని కారక క్రిమి కీటకాలను తింటూ పర్యావరణ సమతుల్యతను కాపాడుతున్నా యన్నారు. తెలంగాణా అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ మాట్లాడుతూ పిచ్చుకలు ప్రకృతిని రక్షించడం లో తమ వంతు పాత్ర పోషిస్తున్నాయని, వాటికి వేసవిలో తమ ఇంటి పరిసరాల్లో పాత్రల్లో తాగునీరు, ఆహార ధాన్యాలు వేసి వాటి సరంక్షణకు పాటు పడాలన్నారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణను ఘనంగా శాలువా తో సన్మానించి, పచ్చని మొక్కను అందించి అభినందించా రు. ప్రకృతి మిత్ర వ్యవస్థాపకులు, పర్యా వరణ వేత్త, రాష్ట్ర పతి అవార్డు గ్రహీత అయిన గుండేటి యోగేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్ సుధమల్ల హరికృష్ణ, తెలం గాణా అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ ,అటవీ శాఖ జిల్లా కార్యాలయం ఏఓ పొన్న మల్లయ్య, ప్రముఖ న్యాయ వాద దంపతులు అలేఖ్య, నటేశ్వర్, పశు వైద్యాధికారి డా. గుల్లపల్లి శంకర్ లింగం, మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్,జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి కిష్టయ్య, ప్రకృతి ప్రేమికుడు, సినీ గేయ రచయిత అక్కల చంద్రమౌళి, ప్రకృతి మిత్ర సంస్థ సభ్యులు, మహేందర్, వంశీ,పి.స్వర్ణ,కె.శోభ, సునీత, రాధ,శరత్ చంద్ర, రాజశేఖర్, పిచ్చుకల ప్రేమికులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# ప్రైవేటీకరణను అడ్డుకోవడంలో జాతీయ కార్మిక సంఘాల విఫలం

**జనోదయ,బెల్లంపల్లి, మార్చి 20 :**



దేశంలో జరుగుతున్న ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణను అడ్డుకోవడంలో జాతీయ కార్మిక సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని ఎస్ జి కే ఎస్ సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్, బెల్లంపల్లి ఏరియా నాయకులు ఎన్నం. శంకర్ లు ఆరోపించారు. శుక్రవారం వారు ఎస్ జి కే ఎస్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. సింగరేణి సంస్థ పరిరక్షణ పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలం పాటలను వ్యతిరేకిస్తూ చిన్న సంఘాలు ఆందోళన కార్యక్రమాలు చేస్తుండగా జాతీయ కార్మిక సంఘాల నాయకులు సీ అండ్ ఎం డి ఆదేశాల ప్రకారం నడుచుకుంటున్నారని వాపోయారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్మిక వర్గంపై చేస్తున్న దాడిని ఎదుర్కోవడానికి బలమైన కార్మిక ఉద్యమం అవసరమై ఉన్నదన్నారు. చిన్న పెద్ద తేడాలకు పోకుండా కార్మిక వర్గ పోరాటాలను నిర్మించాలని సూచించారు. కార్మిక వర్గ చట్టాలను, విధానాలను ,మార్పులను ఏఐటీయూసీ తో పాటు జాతీయ సంఘాలు అడ్డుకోలేకపోయాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా భేషరతుగా కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల వేలం పాటలను రద్దు చేయాలని, సింగరేణి ఎక్స్ప్లోరేషన్ బొగ్గు నిక్షేపాలున్న అన్ని బ్లాక్ లను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు జిల్లాల మోహన్ పాల్గొన్నారు.

# ఆకెనపల్లిలో సీతారాముల కల్యాణ వేడుకలకు ఏర్పాట్లు



**జనోదయ,బెల్లంపల్లి, మార్చి 20:**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గ్రామస్తులు సంసిద్ధమయ్యారు. గ్రామంలో ప్రతిఏటా సీతారాముల కల్యాణ వైభోగాన్ని అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. గ్రామమంతా ఏకతాటిపై నిలబడి ఈ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా చేపడతారు. ఈసారి కూడా గ్రామంలో వైభవోపేతంగా సీతారాముల కళ్యాణ మహోత్సవ ఘట్టాన్ని నిర్వహించేందుకు గ్రామస్తులు అన్ని చర్యలు చేపడుతున్నారు. స్థానికంగా ఉన్న పాత బెల్లంపల్లి, బుచ్చయ్యపల్లి, లింగాపూర్, శాంతిఖని ప్రాంతాల నుండి గ్రామంలో జరిగే సీతారాముల కల్యాణ వేడుకలను వీక్షించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని నిర్వాహకులు చెబుతున్నారు. వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి చందాలు సేకరిస్తున్నారు. సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు వచ్చే భక్తులకు త్రాగునీటి సౌకర్యంతో పాటు ఎక్కడ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు చెబుతున్నారు.

# ఆశా వర్కర్ల హామీలను అమలు చేయాలి

**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్**
**మంత్రి కొండా సురేఖ ఇల్లు ముట్టడి**
**జనోదయ, హనుమకొండ, మార్చి 20:**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఆశాలకు ఇచ్చిన హామీ మేరకు బడ్జెట్ సమావేశాలలో 18 వేల రూపాయల ఫిక్స్ వేతనాన్ని నిర్ణయించి అమలు చేయాలనే డిమాండ్ తో శుక్రవారం హనుమకొండ లోని మంత్రి కొండా సురేఖ ఇల్లును ఆశా వర్కర్లు ముట్టడించారు. హన్మకొండలోని రామ్ నగర్‌లో గల సుందరయ్య కార్యాలయం నుండి భారీ ర్యాలీగా బయలుదేరిన ఆశా వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని సిఐటి యు జిందాబాద్ అంటూ దారి పొడవున నినాదాలు చేస్తూ కొండ సురేఖ ఇంటికి చేరుకున్నారు. మంత్రి ఇంటి వద్ద పోలీసులు భారీకేడ్లను అమర్చి లోనికి వెళ్లకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. లోపలికి వెళ్లే ప్రయత్నం చేసిన సిఐటియు నాయకులు, ఆశాలకు.. పోలీసులకు మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. దీనితో రెండు గంటల పాటు వారు మంత్రి ఇంటి వద్దనే బైఠాయించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ... వేతనాలు పెంచాలని పోరాటాలు చేస్తున్న ఆశాలపై ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వమని చెబుతున్న సీఎం ఇప్పటికైనా ఆశా వర్కర్ల కు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

**వేతనాలు సకాలంలో చెల్లించాలి...**

ఆశాలకు గతంలో ఇచ్చిన హామీల మేరకు 50 లక్షల ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలను అమలు చేస్తూ వెంటనే జీవోలను జారీ చేయాలని కోరారు. ఫిబ్రవరి నెల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశాలను నాలుగవ తరగతి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనే డిమాండ్ తో మార్చి 28వ తేదీన జరగబోయే చలో అసెంబ్లీ కార్యక్రమంలో ఆశా లు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల నాయకులతో పాటు ఆశాలు పాల్గొన్నారు.



# ఈద్ వేళ ఉదార సేవలు...
# కాలేరు మణికాంత్‌కు ప్రశంసల వెల్లువ

**500 మంది మహిళలకు 'ఈద్ తొహ్ఫా' పంపిణీ**



**జనోదయ, గ్రేటర్ హైదరాబాద్, మార్చి 21:**
పవిత్ర రంజాన్ ఈద్ పండుగ సందర్భంగా అడ్వకేట్ కాలేరు మణికాంత్ సామాజిక సేవలో మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. అంబర్‌పేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 500 మంది ముస్లిం మహిళలకు "ఈద్ తొహ్ఫా"లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మణికాంత్ మాట్లాడుతూ, రంజాన్ పండుగ పరస్పర ప్రేమ, గౌరవం, సహకారం వంటి విలువలను పెంపొందించే సందర్భంగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో సోదరభావం, ఐక్యత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్ర మాలు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమం ఆప్యాయత వాతావరణంలో సాగగా, స్థానికులు మరియు పలువురు నేతలు పాల్గొన్నారు. కాలేరు మణికాంత్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని వారు అభినందించారు. ఇలాంటి చర్యలు సామాజిక సౌహార్దాన్ని మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు.

# అతని కళ్ళు సజీవం



**జనోదయ,బెల్లంపల్లి, మార్చి 20 :**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన ఆ ఇళ్ల మల్లేష్ (55) శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో మరణించారు. మృతుని బావ మరిది గుడిసెల శేఖర్ కుటుంబ సభ్యులను నేత్రదానానికి ఒప్పించారు. మృతుని కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖంలో ఉండి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపాలనే ఉద్దేశంతో నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చారు. జనహిత సేవాసమితి, సదాశయ ఫౌండేషన్ సహకారంతో ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ సిబ్బందికి నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఐ బ్యాంక్ సిబ్బంది ప్రతాప్ మృతుడు మల్లేష్ నేత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జనహిత సేవాసమితి అధ్యక్షులు ఆడెపు సతీష్ మాట్లాడుతూ సమాజ హితం కోసం పుట్టెడు దుఃఖంలో ఉన్న మల్లేష్ భార్య పద్మ, కుమారుడు సాయి తేజ, కుమార్తెలు ప్రీతి ,ప్రియాంకలు నేత్రదానానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. జనహిత సేవా సమితి తరపున ఇది 13వ నేత్రదాన కార్యక్రమం అని చెప్పారు. మృతుడు మల్లేష్ కుటుంబ సభ్యుల స్ఫూర్తితో ప్రజలు నేత్ర అవయవ, శరీర దానాలకు ముందుకు వచ్చి సమాజానికి ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాతరి మూర్తి, జనహిత సేవాసమితి ప్రధాన కార్యదర్శి ఇప్పరవి, సహాయ కార్యదర్శి గుడిసెల శేఖర్, గుమ్ముల చందు,



కార్యవర్గ సభ్యులు భీమిని కనకయ్య, మృతుని బంధువులు పాల్గొన్నారు.


జర్నలిస్ట్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ల సంక్షేమమే పరమావదిగా
జర్నలిస్ట్ల హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110



